నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
8 జూన్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## యరపతినేనికి
# మంత్రిపదవి దక్కేనా..?

- స్వతంత్రం వచ్చిన దగ్గరనుంచి గురజాలకు దక్కని మంత్రి పదవి.
- నాలుగోసారి ఎమ్మెల్యేగా యరపతినేని ఎన్నిక
- అధినేతతో సత్సంబంధాలు కలిసి వచ్చేనా...?-
- గురజాలకు మంత్రి పదవి వస్తే పల్నాడు మరింత అభివృద్ధి చెందే అవకాశం









**గురజాల, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లాలో తెదేపా పార్టీకి ప్రాణ ప్రతిష్ట చేసిన నేతలు ఎవరని అడిగితే మొదటిసారిగా చెప్పేది యరపతినేని పేరే. పల్నాడు ప్రాంతంలో ఒకప్పుడు కాంగ్రెస్ నేతలను, ఇప్పుడు వైకాపా నేతల ఆగడాలు ఎదుర్కొనటంలో యరపతినేని ప్రదర్శించిన ధైర్య సాహసాలు చెప్పుకోదగ్గవి. ఎన్ని కేసులు పెట్టినా మొక్కవోని దీక్షతో ముందుకు సాగిన నైజం ఆయనది. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న య రపతినేనికి ఈసారి చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో మంత్రి పదవి ఇస్తే పల్నాడు ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని పలువురు తెదేపా నాయకులు భావిస్తున్నారు. 2019లో గురజాల నుంచి ఓటమిపాలైన ఆయన 2024 లో. అఖండ విజయం సాధించారు. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని గురజాల లోని ఆయన అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. పల్నాడు ప్రాంతంలోని గురజాల నియోజకవర్గం ఈ పేరు చెప్పగానే ముందుగా గుర్తు వచ్చే నాయకుడు యరపతినేని శ్రీనివాసరావు. వరసగా ఏడుసార్లు గురజాల నుండి పోటీ చేసి రికార్డు నెలకొల్పారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిన యరపతినేని శ్రీనివాసరావు **మిగతా 3వ పేజీలో**

రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నమ్ముకున్న ఐ ఫ్యాక్ టీం ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జగన్ కు ఖచ్చితమైన. సమాచారం ఇవ్వలేదని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతోపాటు జగన్ సొంత మీడియాను కూడా సరైన సమాచారం ఇవ్వలేదు. జగన్ పాలనపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతను పసిగట్టడంలో ఐప్యాక్ టీం. విఫలమైందని వైకాపా నేతలు విమర్శిస్తున్నారు. అధికార పార్టీలో స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలకు, ద్వితీయ శ్రేణి నాయకులకు మధ్య సంబంధాలు. ఈ ఐదేళ్ల నుంచి సన్నగిల్లుతున్నాయనే సమాచారాన్ని కూడా ఐప్యాక్ టీం గుర్తించలేకపోయిందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని జగన్ దృష్టికి ఎందుకు తేలేదు.... 2019లో ప్రశాంత్ కిషోర్ ఆధ్వర్యంలో పనిచేసిన సర్వే టీం ఖచ్చితమైన రిజల్ట్ ను జగన్ కు ఇచ్చారని. ఆనాటి ఎన్నికల ఫలితాలు గురించి తెలుస్తోంది. ఇటీవల ప్రశాంత్ కిషోర్ హాలో మీడియా సంస్థలతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న వైకాపా ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ఈసారి అధికారంలోకి రావడం కష్టమని కూడా ఆయన వ్యాఖ్యానించటం విశేషం. ఐప్యాక్. టీం చేసిన సూచనలను పట్టించుకోకపోవడం వల్లే ఈసారి వైకాపా భారీ మూల్యం చెల్లించిందనే విమర్శలు కూడా. వినవస్తున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 స్థానం దక్కించుకున్న వైకాపా ఈసారి 11. స్థానాలకి పరిమితం కావడం ఆ పార్టీ నేతలు నేతలను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- సరైన నివేదికలు ఇవ్వలేదా
- అధినేత పట్టించుకోలేదనే విమర్శలు
- ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు మధ్య తెగిన బంధాలు
- వాలంటరీ వ్యవస్థ దీనికి కారణమా?




3 లో

# ఐ ప్యాక్ జగన్‌ని మోసం చేసిందా ?



## 12న చంద్రబాబు
# ప్రమాణస్వీకారం

### ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు.. గన్నవరంలో సభావేదిక

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12వ తేదీ ఉదయం 11.27 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధాని నరేంద్రమోదీ, ఎన్డీయే కూటమి ముఖ్యనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉన్నందున.. ఎయిమ్స్ సమీపంలోని **మిగతా 3వ పేజీలో**

# ఉద్యోగార్థుల భరోసా: నూతన ప్రభుత్వం...

**ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం యువత ధ్యేయం అన్నారు వివేకానంద. అలాంటి యువత నిర్వీర్య మయితే, పాలిత ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తే, దానికి నిదర్శనమే.. నేటి ఎన్నికల ఫలితం.... వాలెంటీర్ ఉద్యోగాలిచ్చేసాము, సచివా లయం ఉద్యోగాలు ఇచ్చేశాము...ఇక ఉద్యోగాల కల్పన అవసరం లేదనుకుంటే ... దాని నిదర్శనమే నేటి ఎన్నికల ఫలితం. ఐదు సంవత్సరాలు నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఎలక్షన్ కోడ్ కాలానికి హడావుడిగా ఎలా పడితే అలా, అరకొర నోటిఫికేషన్లు ఇచ్చి తాంబూలాలు ఇచ్చాం, తన్నుకు చావండి అన్నందుకే నేటి ఈ ఫలితం. ఎం.ఏ.,లు, ఎం.బి.ఏ.లు, ఎమ్.టెక్.,లు లాంటి పెద్దపెద్ద చదువులు చదివి ఐదువేల రూపాయల వాలంటీర్ జాబ్‌లో చేరి పడిన దుస్థితికే నేటి ఈ ఎన్నికల ఫలితం. బి.టెక్.,లు చేసి, పరిశ్రమలు లేక, రాక, తేక పొరుగు రాష్ట్రాలకు వలసవెళ్ళి కష్టాలను కన్నీళ్ళలో దాచుకున్న సగటు యువత పోటీపడి మరీ వేసిన ఓట్లకు సాక్ష్యమే ...ఈ ఎన్నికల ఫలితాలు.**

సహజంగానే యువత ఎమోషనల్‌గా ఉంటారు. జీవితంలో స్థిరపడి-స్థిరపడక ఇంట్లోవాళ్ళతో, బయటి వాళ్ళతో మాటలు పడుతూ ఎక్కడ ఏ చిన్న ఉద్యోగం దొరుకుతుందా అంటూ వెదుక్కుంటూ బిక్కుబిక్కుమని బతుకుతుంటారు. పాపం! ఒక రకమయిన భయం వారిని అనునిత్యం ఆవరించి ఉంటుంది. కానీ ఈలాంటి యువశక్తిని సవ్యదిశలో మలచగలిగితే ఒకదేశం లేదా ఒక రాష్ట్రాభివృద్ధి ఆకాశాన్నంటుతుంది. మన ఉభయ తెలుగు రాష్ట్రాలలో లోపించినది సరిగ్గా ఇక్కడే. కనుక తెలంగాణాలో పదేళ్ళ పాలిత ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారు. అలానే ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఇప్పుడు జరిగింది. యువ ముఖ్యమంత్రి వర్యులు యువకుల గురించి ఎంతగా ఆలోచించాలి? 2050 యువతదే అన్న సత్యం అందరికీ తెలుసు. 2050 నాటికి ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో ఉంటారు. వీళ్ళకు కావలసింది మందిరాలో, మసీదులో, చర్చిలో కాదు, సరైన ఉపాధి. గత ఐదేళ్ళలో ఉద్యోగాల కొరకు యువత వీధిబాట పడింది. పోరాటాలు చేసింది. దొరికిన ప్రజా ప్రతినిధులకెల్లా వినతిపత్రాలిచ్చింది. ఈ జర్నీలో విలువైన కాలం కరిగిపోయింది. కేసులపాలయింది. ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇవ్వండి అంటే బెదిరింపులు. అయ్యా కానిస్టేబుల్ ఉద్యోగాలు నింపండి అంటే ఉలుకూ లేదు పలుకూ లేదు. అయ్యా ఐదేళ్ళు అయిపోవస్తుందీ, చివరలో మీరు నోటిఫికేషన్లు ఇచ్చారు. ఈలోగా మా వయసు అయిపోయింది, ఏజ్ రిలాక్సేషన్ ఇవ్వండి అని వేడుకున్నప్పటికీ అవహేళనలు... వాలంటీర్ జాబ్‌లు ఇచ్చాంగా, సచివాలయాల జాబ్‌లు ఇచ్చాంగా అంటూ కనీసంలో కనీసం యువత పట్ల ఉండవలసిన స్పందనాలేదు, రెస్పెక్టూ లేదు.

పోరాడీ పోరాడీ అలసిపోయిన యువత కసితీరా గుద్దిన ఓట్లకు ఫలితమే నేటి ఎన్నికల రిజల్ట్స్. గ్రూప్-2 మెయిన్స్‌కి 1:100 కి మనం చేసిన ప్రయత్నానికి పరిగె సుధీర్‌గారు (ఏపీపీఎస్సీ మెంబరు) ఉండబట్టి, వారు వందకి వంద శాతం కృషి చేయబట్టి (తోటి మెంబర్లు వ్యతిరేకించినప్పటికీ) ఈ రోజున అర్హత సాధించి మెయిన్స్‌కి చదువుకోగల్గుతున్నారు. ఈ సందర్భంగా శ్రీ సుధీర్ గారికి మనం ఋణపడి ఉండాలి. అందుకే మీతో నేను చాలాసార్లు పంచుకున్నాను **'నాయకులు అనేవారు వారసత్వంగా కాదు, ప్రజల్లోంచి, ప్రజల సమస్యల్లోంచి పుట్టాలి, ప్రజలకి భరోసా ఇవ్వాలి, అంతకుమించి స్థిరమయిన జీవితం ఇవ్వాలి'.**

ప్రభుత్వ ఉద్యోగాలు తక్కువే. కాదనడం లేదు. పరిశ్రమలు తేవాలి. ఉన్న పరిశ్రమలను పోగొట్ట కూడదు. అనంతపురంలో 'కియా' కార్ల పరిశ్రమ వల్ల వేలాది మందికి ఉపాధి దొరికింది. అమర్ రాజా వెళ్ళిపోవడం వల్ల స్థానిక యువత ఉపాధి పోయింది. 'శ్రీ' సిటీలో కొద్దో గొప్పో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కానీ ఇవేవీ యువతకు చాలవు, మరిన్ని పరిశ్రమలు కావాలి, యువతకు ఉపాధి లభించాలి.

**నూతన ప్రభుత్వం తక్షణం చేయవలసినవి......**

నూతన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తమ తొలిసంతకం మెగా డి.ఎస్.సి. నోటిఫికేషన్ పైనే చేస్తాననడం, దానికి ప్రిఫరెన్స్ ఇవ్వడం యువత సంతోషించదగిన విషయం. డి.ఎడ్.,లు, బి.ఎడ్.,లు చేసి అస్సలు ఏమాత్రం చాలీచాలని జీతాలతో జీవితాలను ఈడ్చుకుంటూ వస్తున్న వేలాది డిఎస్సీ యువతకు ఇది ఊరటనిచ్చే విషయం. క్రమం తప్పకుండా మునుపటి లాగా డి.ఎస్సీ., నోటిఫికేషన్‌లు ఇవ్వాలి. ఇచ్చిన ఉద్యోగాలను సకాలంలో నింపాలి. ఐదేళ్ళ కాలం కళ్ళముందే కరిగిపోయినందుకు దానిని తిరిగి తీసుకొని రాలేము కదా!

రెండోది ఉద్యోగాల కేలండర్. యుపిఎస్సీలాగా ఇచ్చే ఉద్యోగాలు ఎన్నయినా సరే క్రమం తప్పకుండా కేలండర్‌లో పొందుపరుస్తూ దానిని జనవరిలో ప్రకటించి డిసెంబర్‌లోపు మాగ్జిమమ్ రిక్రూట్‌మెంట్‌లు పూర్తి చేసేయాలి. తమిళనాడు ప్రభుత్వం లాగా ముందుగానే జాబ్ కాలెండర్ ప్రకటించడం వల్ల ఉద్యోగార్థులకి ఒక ప్లాన్, ఒక వ్యూ ఉంటాయి. దానిని బట్టి వారు వ్యూహాలు మార్చుకుంటారు. ఎన్నాళ్ళ నుంచో నానుతున్న జాబ్ కాలెండర్‌కు నూతన ప్రభుత్వం జీవం పోయాలి.

మూడోది వాలంటీర్ వ్యవస్థ. నెలకు పదివేల రూపాయలు ఇస్తానని చంద్రబాబు ప్రకటించారు. అలానే వారి సేవలు తీసుకుంటూనే ఇంకా ఇంకా వారు ఆదాయ ఆర్జనకు మరిన్ని వేరే ఉపాధి మార్గాలను చూపాలి. ఈ విషయంలో బాబుగారికి ఒక దృష్టి ఉన్నట్లు తెలుస్తోంది.


నాలుగవది..పరుగెత్తుతోన్న ప్రపంచంతో పోటీ పడడానికి స్కిల్ బేస్డ్‌గా యువతని తీర్చిదిద్దాలి. అది ఇంతకుమునుపులా కాకుండా గ్రౌండ్ రియాలిటీని దృష్టిలో పెట్టుకొని చేయాలి. డిగ్రీ విద్యార్థులను ఇంటర్న్‌షిప్‌ల పేరిట పచారీ షాపులకు పంపకుండా వారి స్కిల్‌కి ఉపయోగపడే పరిశ్రమలను ప్రోత్సహించాలి.


ఐదవది.. దేశంలో గుజరాత్ తరువాత సుదీర్ఘ సముద్రతీరం ఉన్నది ఆంధ్రప్రదేశ్‌లోనే. శరవేగంతో ఓడరేవుల నిర్మాణం, అంతకుమించి నిర్లక్ష్యానికి గురయిన టూరిజం పరిశ్రమను తట్టిలేపాలి. ఈ రెండు రంగాలలో వేలాది ఉద్యోగాలను యువతకు ఇవ్వవచ్చు.

ఆరవది, సాఫ్ట్‌వేర్ పరిశ్రమ. ఇది చంద్రబాబు గారికి కొట్టిన పిండి. వారి పుణ్యం వల్లే ఈ రోజున హైదరాబాద్ హైటెక్ సిటీ వేలాదిమంది టెక్కీలకు జీవనోపాధి అయింది. ఈ విషయంలో అనేక సాఫ్ట్‌వేర్ పరి శ్రమలను చంద్రబాబు అమరావతికి తేగలరు. ఆతెచ్చే ఆయురారోగ్యాలు చంద్రబాబుగారికి ఆ దేవుడు ఇవ్వాలని ప్రార్థిద్దాం. సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ వల్ల స్థానికంగానే యువతకు ఉపాధి దొరికి వలసలు వెళ్ళవలసిన అవసరం ఉండదు.

ఇలా మనం చెప్పుకుంటూపోతే చాలానే ఉన్నాయి. వన్ బై వన్ నూతన ప్రభుత్వం చేసుకుంటూ వెళుతుందని ఆశిద్దాం! శ్రీ చంద్రబాబునాయుడుగారు తమ పాలనలో యువతకు మరింత పెద్ద పీట వేసి ఉద్యోగాలు కల్పించి ఒక భరోసా జీవితాన్ని కల్పించాలని కోరుకుందాము. వివేకానందులవారి వాక్యం మరోసారి 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం' గల యువతను మరింతగా నూతనప్రభుత్వం ఉపయోగించు కోవాలని ఆశిస్తూ నూతన కూటమి ప్రభుత్వానికి బెస్ట్ విషెస్ చెపుదాము!

**యువశక్తిని సవ్యదిశలో మలచగలిగితే ఒకదేశం లేదా ఒక రాష్ట్రాభివృద్ధి ఆకాశాన్నంటుతుంది. మన ఉభయ తెలుగు రాష్ట్రాలలో లోపించినది సరిగ్గా ఇక్కడే. అందుకే తెలంగాణాలో పదేళ్ళ పాలిత ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారు. అలానే ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఇప్పుడు జరిగింది. నాయకులు యువత గురించి ఎంతగా ఆలోచించాలి..? 2050 నాటికి ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో ఉంటారు. వీళ్ళకు కావలసింది మందిరాలో, మసీదులో, చర్చిలో కాదు, సరైన ఉపాధి.**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238


## విద్య, ఉద్యోగ సమాచారం



**ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్...**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలలో ఎన్‌డీఏ కూటమి పూర్తి మెజారిటీతో అధికారం సాధిస్తోంది. అధికారంలోకి వస్తే తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే అని శ్రీకాళహస్తి ప్రజాగళంలో చంద్రబాబు నాయుడు ప్రకటించటంతో త్వరలో మెగా డీఎస్సీ ప్రకటించే అవకాశం ఉంది.

**ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ జులై 28న ...**

ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జులై 28వ తేదీన రెండు సెషన్లలో నిర్వహిస్తారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు పోస్టు, జోనల్, జిల్లా ప్రాధాన్యాలను కమిషన్ అధికారిక వెబ్‌సైట్ https://psc.ap.gov.inలో జూన్ 18వ తేదీలోపు నమోదు చేయాలని ఏపీపీఎస్సీ కోరింది.

**తెలంగాణ టెట్ ఫలితాలు జూన్ 12న ..**

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) పరీక్షలు మే 20వ తేదీన ప్రారంభమై, జూన్ 2 తో ముగిశాయి. రోజుకు రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో జరిగిన ఈ పరీక్షలలో పేపర్ 1 పరీక్షకు 86.03 శాతం మంది హాజరుకాగా పేపర్ 2 పరీక్షకు 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ఆన్సర్ కీ, రెస్పాన్స్ షీట్లు విడుదల చేశారు. వీటిని అధికారిక వెబ్‌సైట్ https://tstet2024.aptonline.in/tstet ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఫలితాలు జూన్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాలి.

**త్వరలో ఏపీ టెట్ 2024 ఫలితాలు ...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాలు ఈ వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి 27వ తేదీన ప్రారంభమైన ఏపీ టెట్ 2024 పరీక్షలు మార్చి 9వ తేదీతో ముగిశాయి. ఇప్పటికే రెస్పాన్స్ షీట్లు, ఫైనల్ కీ విడుదలయ్యాయి. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 14వ తేదీనే ఏపీ టెట్ ఫలితాలు విడుదల కావాల్సి ఉంది. కానీ ఎన్నికల కోడ్ వల్ల వాయిదా పడ్డాయి.

**312 పోస్టుల భర్తీకై యూపీఎస్సీ నోటిఫికేషన్...**

దేశ వ్యాప్తంగా ఉన్న పలు కేంద్ర విభాగాలు, పరిపాలన శాఖల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియలాజికల్ కెమిస్ట్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, స్పెషలిస్ట్ గ్రేడ్-III అసిస్టెంట్ ప్రొఫెసర్, డిప్యూటీ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ వంటి తదితర పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 312 పోస్టులను భర్తీ చేయనున్నారు.

**అర్హతలు...**ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణతతో పాటు నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా పని అనుభవం కూడా ఉండాలి.

**ఎంపిక విధానం..** రాత పరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**రిజిస్ట్రేషన్ ఫీజు...**

దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.25 చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగ అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించవల్సిన అవసరం లేదు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

ఆన్‌లైన్ దరఖాస్తులకు జూన్ 13, 2024వ తేదీ తుది గడువు.

**పోస్టుల వివరాలు**

డిప్యూటీ సూపర్నెంట్ ఆర్కియలాజికల్ కెమిస్ట్ పోస్టులు: 4
డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ పోస్టులు: 67
సివిల్ హైడ్రోగ్రాఫిక్ ఆఫీసర్ పోస్టులు: 4
స్పెషలిస్ట్ గ్రేడ్-III అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు: 132
స్పెషలిస్ట్ గ్రేడ్-III పోస్టులు: 35
డిప్యూటీ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పోస్టులు: 9
అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు: 4
అసిస్టెంట్ డైరెక్టర్ గ్రేడ్-II పోస్టులు: 46
ఇంజినీర్ & షిప్ సర్వేయర్ కం-డిప్యూటీ డైరెక్టర్ జనరల్ పోస్టులు: 2
ట్రైనింగ్ ఆఫీసర్ పోస్టులు: 8
అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు: 1

# ఐ ప్యాక్ జగన్‌ని మోసం చేసిందా?

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మరి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో జనాల్లో అసంతృప్తి ఏ రేంజిలో ఉందో ఐ ప్యాక్ వైసీపీ అధినేత జగన్ కి చెప్పకుండా దాచింది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.ఐప్యాక్ గత రెండు ఎన్నికల్లోనూ జగన్ కి పనిచేసింది. 2019లో ఐ ప్యాక్ ప్రశాంత్ కిశోర్ అలియాస్ పీకే ఆధ్వర్యంలో పనిచేసింది. రిజల్ట్ బ్రహ్మాండంగా వచ్చింది. ఈసారి ఆయన శిష్య బృందం నేతృత్వంలో పనిచేసింది. దాంతో కనీ వినీ ఎరుగని తీరులో పిడుగు లాంటి రిజల్ట్ వచ్చింది. ఎక్కడ 151 సీట్లు మరెక్కడ 11 సీట్లు. వైసీపీ వైభోగం నుంచి పాతాళానికి దిగజారిపోయింది.మరి ఇంతలా ప్రజా వ్యతిరేకత ఉంటే వైసీపీ నియమించుకున్న ఐ ప్యాక్ టీం ఏమి చేస్తోంది అన్న ప్రశ్న తప్పకుండా వస్తుంది. తమను పెట్టుకున్న వైసీపీకి ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని అందించి అలెర్ట్ చేయాల్సిన బాధ్యత ఐ ప్యాక్ కి ఉంది కదా అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం. గ్రౌండ్ లెవెల్ రియాల్టీస్ తెలియాలనే కదా ఐ ప్యాక్ టీం ని పెట్టుకున్నది. మరి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో జనాల్లో అసంతృప్తి ఏ రేంజిలో ఉందో ఐ ప్యాక్ వైసీపీ అధినేత జగన్ కి చెప్పకుండా దాచింది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అంతే కాదు వాలంటీర్లతోనే మొత్తం పని అవుతుందని చెప్పింది ఎవరు అన్న దాని మీద కూడా చర్చ సాగుతోంది. ఐ ప్యాక్ సలహా మీదనే వాలంటీర్లను రాజకీయంగా వాడుకోవాలని వైసీపీ అధినాయకత్వం నిర్ణయించింది అని అంటున్నారు. అలా కాదు పార్టీ చెబితేనే అలా వాలంటీర్లు రాజకీయంగా కూడా వేలూ కాలూ పెట్టారు అని కూడా ఐ ప్యాక్ వైపు నుంచి వాదన వినిపిస్తోంది. ఎవరు చెప్పడం అన్నది కాదు కానీ వాలంటీర్ల వల్లనే మొత్తం వైసీపీ కుప్పకూలింది అని అంటున్నారు. ఏకంగా పార్టీతో జనాలకు కనెక్షన్ కట్ అయింది అని అంటున్నారు. అంతా బాగుంది అన్న మూడ్ తోనే పార్టీ ముందుకు పోయిందని ఎవరు ఎవరికీ బాధ్యులు లేని విధానంతో ఒక రకమైన గందరగోళం అయోమయంతోనే అంతా సాగిందని అంటున్నారు. అది కాస్తా చివరికి వైసీపీ భారీ ఓటమికి దోహదపడింది అని అంటున్నారు. దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా ఎమ్మెల్యేలకు క్యాడర్ తో కనెక్షన్ లేదు. క్యాడర్ కి జనంతో కనెక్షన్ లేదు. ఇక ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రితో ఏ మాత్రం కనెక్షన్ లేదు ఇలా వైసీపీ దారం తెగిన గాలిపటం లా అయిదేళ్ల కాలం గడిపిందని అంటున్నారు. అధికారం ఉంది కాబట్టి అంతా ఓకే అనుకున్నా ఇపుడే అసలైన పరిస్థితులు తెలుస్తుంది అని అంటున్నారు. ఇదీ లెక్క టోటల్ గా చెప్పాలీ అంటే హై కమాండ్‌కి క్యాడర్ కి మధ్య ఉండాల్సిన అందమైన బంధం ఒక వంతెన లాంటి సంబంధం పూర్తిగా తెగిపోయాయి. హై కమాండ్ అని పేరు చెప్పుకుంటూ కొందరు పెద్దలు చేస్తున్న పెద్దరికం పెత్తనం ఇంకా అలాగే కొనసాగితే మాత్రం వైసీపీ జీవితంలో అధికారంలోకి రాదు అని కూడా వైసీపీ హితైషులే తేల్చేస్తున్న వైనం కనిపిస్తోంది. ఇక ప్రశాంత్ కిశోర్ వైసీపీ ఓటమి పాలు అవుతుంది అని ఒకటికి పదిసార్లు అంత ధీమాగా ఎలా చెప్పగలిగారు అన్నది కూడా వైసీపీ పెద్దలు ఎక్కడా ఏ సమయంలోనూ కనిపెట్టలేకపోయారు అని అంటున్నారు. కనీసం అది నిజమా కాదా అని చెక్ చేసుకునే సీన్ కూడా లేకుండా పోయింది అని అంటున్నారు. పైగా పీకేని పట్టుకుని వైసీపీ నేతలు దారుణంగా విమర్శించడానికి కాలం వెచ్చించారు తప్ప పీకే చెప్పేది నిజమేనా అలా అయితే ఏమి చేయాలి అన్నది కూడా కనీస మాత్రంగా అయినా ఆలోచించలేక పోయారు అని అంటున్నారు. నిజానికి పీకేకి ఐ ప్యాక్ టీం లోని కీలక వ్యక్తులతో మంచి రిలేషన్స్ ఉన్నాయి. వైసీపీకి జగన్ కి చెప్పకుండా దాచిన ఘోర ఓటమి సమాచారాన్ని పీకేకి వారు చాలా ముందుగానే చెప్పేసారు అని అంటున్నారు. ఆ ఆధారాలతోనే పీకే మీడియా ముందుకు వచ్చి మాట్లాడేవారు అని గుర్తు చేసుకుంటున్నారు. అలా పీకే నుంచి జగన్ ఓటమి ఖాయం అని చెప్పిన తరువాతనే జగన్ పూర్తిగా వీక్ అయ్యారని అంటున్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చెప్పింది నూరుపాళ్ళు నిజం అని అంటున్నారు. జగన్ కి ఏమీ చెప్పకుండా ఏమీ తెలియనీయకుండా పూర్తిగా మబ్బుల్లో ఉంచేశారు అని అంటున్నారు. ఇక జగన్ కి పార్టీ జనాలకు ఎమ్మెల్యేలకు మధ్య ఒక అగాధం ఏర్పడింది అని తెలిసింది అంటున్నారు. జగన్ వద్దకు ఎవరు వెళ్ళినా ఫలనా ఆఫీసర్ ని కలువు అని చెప్పడం ద్వారా మొత్తం అధికార యంత్రాంగం అంతా జగన్ పరోక్షంలో సాగింది. ఆయనకు కీలక సమాచారం అటు పార్టీకి సంబంధించింది ఏదీ తెలియనీయలేదు అని అంటున్నారు. మొత్తానికి ఈ భారీ ఓటమితో వైసీపీ ఏ విధంగా అయిదేళ్ళూ నీటి బుడగ లాంటి వ్యవస్థతో నడిచింది అన్నది కళ్లకు కట్టినట్లుగా అందరికీ అర్థం అవుతోందిట. మరి అందరికీతెలిసింది జగన్ కి తెలిస్తేనే పార్టీకి భవిష్యత్తు అని అంటున్నారు వైసీపీని ఈ రోజు నుంచి గ్రౌండ్ లెవెల్ నుంచి బలోపేతం చేసుకుని రావాలి. అందరికీ మళ్ళీ కనెక్షన్ ఉండేలా చూసుకోవాలి. నమ్మకం తప్పిన పార్టీ క్యాడర్ ని దారికి తేవాలి. ఇది కష్టమైతే కావచ్చు కానీ అసాధ్యం మాత్రం కాదు. అందువల్ల పార్టీ ఇప్పటికైనా ఆవిధంగా పనిచేస్తుందా అన్నది చూడాల్సి ఉంది.

# కూటమి ప్రభుత్వంతో జిల్లా పరిషత్‌కు మహర్దశ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

త్వరలో ఏర్పడనున్న కూటమి ప్రభుత్వంతో జిల్లా పరిషత్తుకు మహర్దశ రానున్నదని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హనీ క్రిస్టినా, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్ మీడియా సమావేశంలో అభిలషించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రిస్టినా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా పరిషత్తుకు కేటాయించాల్సిన నిధులను కేటాయించకుండా, అభివృద్ధి పనులకు అవకాశం లేకుండా ఇబ్బందులకు గురి చేశారని, జడ్పిటిసి సభ్యులకు, ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండున్నర సంవత్సరాలలో దాదాపు 70 సార్లు సీఎం కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాలు అందించినా పట్టించుకోలేదని వాపోయారు. అందులో పలుమార్లు సీఎంను కలిసే అవకాశం కూడా కల్పించలేదని, ఉమ్మడి గుంటూరు జిల్లాల పరిధిలో 70 నుంచి 100 కోట్ల రూపాయలు జిల్లా పరిషత్ అభివృద్ధి పనులకు రావలసి ఉండగా, కనీస అవసరాలకు

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా**



కూడా నిధులు కేటాయించక పోవడం వంటి అప్రజాస్వామిక చర్యలే ఈ ఎన్నికల్లో వైసీపీని ఓడించాయని వివరించారు. కూటమికి విజయాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి అధినేత నరేంద్ర మోడీ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తాను గత 12 సంవత్సరాలుగా వైసీపీలో నిబద్ధత పనిచేసి పార్టీ గెలుపుకు పని చేసినా, తగిన గుర్తింపు దక్కలేదని, తనకు పలుమార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తానని నమ్మబలికి మోసం చేశారని, వివిధ నియోజకవర్గాల పేర్లు చెబుతూ చివరికి తనకు సీటు కేటాయించకుండా అవహేళన చేసే విధంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 సంవత్సరాలు దాటి శిథిలావస్థకు చేరుకున్న జిల్లా పరిషత్ భవనం పునర్నిర్మాణానికి సహకరించాలని ఎన్నో విజ్ఞప్తులు చేసినా, కనీసం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు, తనిఖీలకు అధికారులతో పర్యటించేందుకు కారు కూడా లేని పరిస్థితి కలిగించారని, మూడు జిల్లాలకు ప్రాతినిధ్య వహించే తనకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవటం వంటి చర్యల వల్లే తాము ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలో చేరామని వివరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అప్రజాస్వామిక పోకడలు, ధోరణి, కష్టించి పనిచేసిన కార్యకర్తలను, నాయకులను గుర్తించని వైనం, ముఖ్యమంత్రిని కలవనివ్వకుండా, తామే అంత అంతా అనే చందాన వ్యవహరించిన సలహాదారుల నియంతృత్వపు పోకడలతోనే విసిగిపోయిన తాము పార్టీ మారాల్సి వచ్చిన సందర్భాలను పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దూరదృష్టిగల నాయకుడని, ఆయన నాయకత్వంలో గుంటూరు జిల్లా పరిషత్తును అభివృద్ధి పరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే తాము చంద్రబాబునాయుడును కలిసి జిల్లా పరిషత్ సమస్యలపై వివరించి, నూతనంగా ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేల సహకారంతో సమన్వయంతో ఉమ్మడి గుంటూరు జిల్లాల గ్రామీణ అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో తెలుగుదేశం నాయకురాలు మేరిగ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యరపతినేనికి మంత్రి పదవి దక్కేనా..?

(మొదటి పేజీ తరువాయి)

2024 సార్వత్రిక ఎన్నికలలో 29 వేల పైచిలుకు ఓట్లతో భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఓడిన ఐదేళ్లు గురజాల నియోజ వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి.. ఆపదలో ఉన్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు, ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తూ ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అండగా ఉండి.. 2024 ఎన్నికలలో అద్భుత విజయాన్ని సాధించారు.

**ఈ సారి అయినా గురజాలకు మంత్రి పదవి దక్కేనా...?**

స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి గురజాల నియోజకవర్గానికి ఎంతోమంది ప్రాతినిధ్యం వహించిన నేటి వరకు నియోజకవర్గాన్ని మంత్రి పదవి ఇంతవరకు దక్కలేదు. తెలుగుదేశం పార్టీ నుండి గత ఏడు పర్యాయాలుగా గురజాల నియోజకవర్గం నుండి పోటీ చేస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ చేరువై, ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. పల్నాడు జిల్లాలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో, యువ నాయకులు లోకేష్ తో మంచి సంబంధాలు ఉండటంతో ఈసారైనా పల్నాడులోని గురజాల నియోజకవర్గానికి మంత్రి పదవి లభిస్తుందని గురజాల నియోజకవర్గ ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. గురజాల నియోజకవర్గం మంత్రి పదవి దక్కితే వెనుకబడిన పల్నాడు ప్రాంతం మరింత అభివృద్ధి చెంది... ఫ్యాక్షన్ ను పారదోలి అభివృద్ధి కేరాఫ్ గా గురజాలని నిలిపే విధంగా యరపతినేని పనిచేస్తారని ప్రజల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**కష్ట కాలంలో పార్టీకి అండగా యరపతినేని...?**

1994 నుండి తెలుగుదేశం పార్టీ గురజాల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యరపతినేని శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో ఉన్న దగ్గర నుండి పార్టీకి అండగా ఉంటూ వచ్చారు. పార్టీ అధికారంలో లేని సమయంలో అందరిలా పార్టీ మారకుండా అధినేత చంద్రబాబుకు తోడుగా ఉండి పొందుగల నుండి చంద్రబాబు యాత్రకు శ్రీకారం చుట్టారు. అధినేత వద్ద మంచి సంబంధాలు ఉండి.. కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండి.. పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం ఆర్థిక సహాయాలు చేస్తూ.. ఎప్పుడూ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఉండి మంచి పేరు తెచ్చుకున్న శీనన్న చంద్రబాబు క్యాబినెట్లో కచ్చితంగా స్థానం ఉంటుందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. యరపతినేని శ్రీనివాసరావుకు మంత్రి పదవి లభిస్తే పల్నాడు ప్రాంతంలో పార్టీని మరింత పటిష్టం చేసి.... ప్రజలకు మరింత సేవ చేస్తారని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## 12న చంద్రబాబు ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

స్థలాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతం అనువుగా లేక పోవడంతో గన్నవరంలో మరో ప్రాంతాన్ని పరిశీలించారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. సభావేదిక నిర్మాణం కోసం ఇప్పటికే 12 లారీలలో సామగ్రిని తీసుకొచ్చారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టి.డి.జనార్దన్ తదితరులు సభా స్థలాన్ని పరిశీలించారు.

## స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని వివిధ పాఠశాలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు స్కూల్ బ్యాగులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఆత్మీయ సమావేశంలో జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ మహిళ ఉపాధ్యక్షురాలు వేంపాటి విజయలక్ష్మి అధ్యక్షతన పంపిణీ చేయడమైనది. మెరిట్ స్టూడెంట్స్ ని మరింత ఉత్సాహంగా ప్రోత్సహించే దానిలో భాగంగా నోట్ పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళటానికి కావలసిన బుక్స్ బ్యాగులు అందించి ప్రోత్సహించడం విద్యాపరంగా ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ, జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు,రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు,చిరు వీధివ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తన్నీరు సాంబయ్య,బిఎస్ పి పార్టీ రాష్ట్ర నాయకురాలు మణి కుమారి,మాల ఐక్య సేవా సమితి అధ్యక్షులు బండ్లమూడి స్టాలెన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి : నారా లోకేష్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం గళ్ళా మాధవి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భముగా నారా లోకేష్ గళ్ళా మాధవితో మాట్లాడుతూ... భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలు, మనకు భారీ బాధ్యతను అప్పగించారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని లోకేష్ సూచించారు. ఈ సందర్భముగా గళ్ళ మాధవి హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. టిక్కెట్ పొందిన తక్కువ సమయంలోనే మంత్రి విడదల రజిని చిత్తుగా ఓడించిన శివంగి గళ్ళ మాధవి అని బాలకృష్ణ అభినందించారు.

## వైసీపీకి రావెల కిషోర్ బాబు రాజీనామా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఆంధ్రప్రదేశ్లో భారీ విజయం సాధించిన కూటమి ఈ నెల 12వ తేదీన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే వైసీపీ నుంచి వలసలు ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి, వైసీపీ ముఖ్యనేత రావెల కిశోర్ బాబు ఆ పార్టీకి రాజీనామా చేశారు. దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతో సాధ్యం అవుతోందని ప్రకటించారు. దీంతో ఆయన టీడీపీలో చేరడం ఖాయమని స్పష్టమవుతోంది.

## ముగిసిన వేసవి శిక్షణ తరగతులు



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** గత 15 రోజులుగా తుళ్ళూరు శాఖ గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. వేసవి శిక్షణా తరగతులు ముగింపు సందర్భం గా ముఖ్య అతిధిగా ఉపాధ్యాయులు జె.శ్రీనువాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జె.శ్రీనువాస్ మాట్లాడుతూ గ్రంథాలయ వేసవి శిక్షణా తరగతులు ప్రాముఖ్యత విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. తధుపరి శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేశారు. గ్రంథాలయాదికారి టి గిరిధర్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరాలును ప్రతి సంవత్సరం విద్యార్థులు వినియెగించుకొని మంచి విజ్ఞానాని పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో 26 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిడిసిసి బ్యాంక్ చైర్మన్ పదవికి రాము రాజీనామా



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) గురువారం తన పదవికి రాజీనామా చేశారు. సీతారామాంజనేయులు 4 డిసెంబర్ 2019 చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. మొత్తం 4 సంవత్సరాల 6 నెలల పాటు పదవిలో కొనసాగారు. మొదట రూ.2వేల కోట్ల టర్నోవర్ లో ఉన్న బ్యాంక్ ను రూ.6 వేల కోట్ల తీసుకువచ్చారు. సుమారు 2 లక్షల కొత్త ఎకౌంట్లు బ్యాంకుకు వచ్చాయి. డిపాజిట్లు కూడా పెద్ద మొత్తంలో పెరిగాయి. ఫలితంగా బ్యాంకు ను సీతారామాంజనేయులు లాభాల బాటలో నడిపించారు అనుటలో అతిశయోక్తి లేదు. బ్యాంకు చైర్మన్ గా పనిచేయడం తనకు సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా రాము విలేకరులకు తెలిపారు. తనకు సహకరించిన పాలకమండలి సభ్యులు, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, ఖాతాదారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**మధ్య తరగతికి కుటుంబాలపై ధరల భారం పడి ఆర్థికంగా చిక్కి శల్య మవుతున్నాయి. ఉపాధి లేక నెలవారీ ఖర్చులు పెరిగిపోయి ఆర్థిక ఊబిలో కూరుకు పోతున్నాయి. రేయింబవళ్ళు కష్టపడినా అతని తల రాత మాత్రం మారడం లేదు . అప్పుల భారంతో కుంగిపోతున్న కుటుంబాలు కోకొల్లలుగా బ్రతుకు భారంగా మారటంతో ఉన్న ఆస్తులు అమ్మేసి కొంతమంది పడుతున్నారే తప్ప పొదుపు ఊసేలేదు. నిత్యావసర వస్తువుల ధరలువంట సలసల కాగు తున్నాయి. ఏ కుటుంబాన్ని కదిపినా అప్పుల చిట్టానే కనబడుతున్నది. పెరిగిన ధరలతో గ్యాస్ బండ మో యలేకపోతున్నారు. ఆదివారం చికెన్‌కు స్వస్తి పలికారు. బియ్యం ధరలు దిగిరాలేదు. పెట్రోలు, డీజిల్ భగ్గుమంటున్నాయి..**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




# దళారుల రాజ్యంలో బ్రతుకులు ఛిద్రం

- బతుకుదెరువు కోసం చిన్న కుటుంబాల ఆరాటం
- అదుపుతప్పిన నిఘా, నియంత్రణ
- మార్కెట్‌ను గాలికొదిలేశారు
- వ్యాపారులదే ఇష్టారాజ్యం
- దూరదృష్టి లేని సర్కార్

ఒకప్పుడు ధరలు నియంత్రణలో ఉండేవి. పప్పుల నుంచి నూనెల ధరల వరకు అంతా కట్టడి చేసేవారు. మూడేళ్ళుగా పరిస్థితి తల్లకిందులైంది. వ్యాపా రులది ఇష్టారాజ్యంగా మారింది. నిలకడలేని ధరలు తారస్థాయికి పెరిగినా సర్కారుకు పట్టడం లేదు. చిన్నాచితక కుటుంబాలు ఇప్పటికే చితికిపోయాయి. పెరిగిన ధరలతో ఇంటిని సాకలేక యజమానులు అప్పులపాలయ్యారు. సాధార ణంగా నిత్యావసర వస్తువులు పెరుగుతున్నాయంటే ఇంతకుముందు ప్రభుత్వం అప్రమత్తమయ్యేది. తక్షణం అధికార యంత్రాంగం రంగంలోకి దిగేది. అక్రమం గా నిల్వచేసిన సరుకులను వెలికితీసి వ్యాపా రులపై కేసులు నమోదు చేసేవారు. క్షణాల్లో ధరలు దిగివచ్చేవి. కాని ఆ పరిస్థితి మచ్చు కైనా కనబడడం లేదు. వంట నూనె ధరలు కిలో ఒక్కంటికి 90 నుంచి 160 రోజుల్లోనే 80 రూపాయలు పెరిగింది. ఉక్రెయిన్ యుద్ధం ఆరంభమైనప్పటి నుంచే నూనె ధరలకు కళ్ళెం వేయలేకపోయారు. ఇప్పుడది కిలోకు 220 రూపాయలకుపైగా చేరుకున్నాయి. ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉండడంతో సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు బెంబే లెత్తిపోతున్నాయి. వంట నూనెలకే కిలోకి సరాసరిన వంద రూపాయలు చొప్పున అదన పు భారమైంది. వేరుశెనగ, సన్‌ఫ్లవర్, రైస్‌రిచ్ తరహా వంట నూనె ధరలతో అమాంతం హెూటళ్ళల్లో తినుబండారాలు భారీగా పెంచేశా రు. ఇంతకుముందు మినపట్టు, గారెతో సహా నూనెతో తయారయ్యే టిఫిన్‌లు అన్నీ గరిష్టం గా 25 నుంచి 30 రూపాయలు ఉండగా, ఇప్పుడా ధర 40 నుంచి 45 రూపాయలకు పెరిగింది. చికెన్, మటన్ ధరలు 260, 350 రూపాయలు చొప్పున పెరిగాయి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి ఈ ప్రాంతానికి భారీగా కంది, పెసర, మినపప్పులు భారీగా దిగుమతి అయ్యేవి. కాని అక్కడ సాగు తగ్గుముఖం పట్టిందనే వంకతో ఏకంగా కందిపప్పు ఏడాది క్రితం రూ.70 లోపే ఉండేది. ఇప్పుడది రూ.30కి పైగా పెరిగి 100 కు చేరింది. మొదటి, రెండో రకం గ్రేడులుగా మార్చి పప్పు ధరల్లో వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ధర పెరిగిందేమిటని నిలదీస్తే రెండో రకం పప్పు కాస్త ధర తగ్గించి అంటగడుతున్నారు. పెసర పప్పుదీ ఇదే తీరు. వేరుశెనగ గుళ్ళు రూ.110 నుంచి రూ.120 రూపాయలకు పెరిగింది.మార్కెట్‌లో పప్పు, ఉప్పేకాదు మిగతా ధరలు దూసుకుపోతూనే ఉన్నాయి. చికెన్ చిక్కకుండా పోయింది. ఒకప్పుడు కేవలం 90 నుంచి 110 రూపాయలే ఉండగా, ఇప్పుడది 270 రూపాయలు వద్ద ప్రస్తుతానికి నిలకడగా ఉంది. గడిచిన ఏడాదిగా చికెన్ ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి పెరుగుతున్న వినియోగం ఒక ఎత్తయితే కూరగాయలు, ఇతర ధరలు మండిపోతున్నాయి. గుడ్లు ధరలు ఎగు డు దిగుడుగా ఉన్నప్పటికీ సరాసరిన 4 నుంచి 5 రూపాయల ధర పలుకుతుం ది. చేపలు, రొయ్యల సంగతి చెప్పనక్కర్లేదు. మార్కెట్‌లో తెల్ల చేపల ధరలు కిలో ఒక్కంటికి రూ.180 నుంచిరూ. 200 ధర పలుకుతుండగా, అదే రొయ్యలైతే ఏకంగా 350 రూపాయలకు చేరాయి. మార్కెట్‌లో పొంతనలేకుండా దూసు కెళ్తున్న ధరలు సామాన్యులను బిక్కముఖం వేసుకునేలా చేస్తున్నాయి. వీటికీ తోడు నాణ్యత కలిగిన బియ్యం 25 కిలోల బస్తా వెయ్యి నుంచి 1250 చొప్పున ధర పలుకుతున్నాయి. కూరగాయల ధరలదీ ఇదే పరిస్థితి. ఒక్క ఉల్లి ధర దిగిరాగా కొత్తిమీర కట్ట రూ.35 ములక్కాడలు రెండు రూ.20, టమోటా రూ.60చొప్పున మంట మండిస్తున్నాయి. వీటికి అదనంగా పెట్రోలు ధర రికార్డు స్థాయి కి చేరింది. లీటరు ఒక్కంటికి 123 రూపాయలకు చేరింది. గ్యాస్ బండ వరుసగా పెరిగిన ధరలతో 1130కు చేరి వినియోగదారుల ఇంట గుదిబండగా మారింది. పొదుపు మాటే లేదుమారిన ధరల పట్టికలతో సాధారణ, మధ్య తరగతి కుటుంబాల నెలావారీ బడ్జెట్ బోల్తా కొట్టింది. ఒకప్పుడు రోజువారి దిన సరి కూలీతో కాలం గడుపుకొచ్చే వారు కూడా అంతో ఇంతో ఆరోగ్యానికి, ఇతరత్ర ఖర్చులకు కాస్త కూడబెట్టే వారు. మధ్యతరగతి కుటుంబాలైతే నెలవారీ చిట్టీలు, పిల్లల పేరిట నెలవారీ పోస్టల్, బ్యాంకు ఖాతాల్లో జమ చేసేవారు. కాని ఇప్పుడు పరిస్థితే మారింది. పొదుపు మాత్రం పరారైంది. ఆ స్థానంలో ధరల మంత్రం ముం దుకొచ్చింది. నెలవారీ బడ్జెట్ ఒకప్పుడు సాధారణ కుటుంబాల్లో 16 వేల నుంచి 21 వేలలోపు సరాసరిన ఉండేవి. కూరగాయలు, పాలు, కిరాణా ఖర్చులతో కలిసి మూడొంతులు ఖర్చయ్యేవి. వీటికి తోడు ఇప్పుడు ఇంటి అద్దెలు తడిసి మోపె డయ్యాయి. పట్టణ, పల్లె ప్రాంతాల్లో ఆస్తి పన్నులు పెంచేయడంతో పట్టణ ప్రాంతాల్లో అయితే డబుల్ బెడ్‌రూం 4,500 నుంచి 7,500 రూపాయలకు అద్దె పెంచేశారు. సాధారణ ఇంటికి కరెంటు చార్జీలు 650 నుంచి గరిష్టంగా 900లోపే వచ్చేది. ఇప్పుడది కాస్తా 1800లకు పెరిగింది. ఎడాపెడా ధరలు పెంచే స్తూ పోతుండడంతో మధ్యతరగతి కుటుంబాలు విల విలలాడుతున్నాయి. క్లిష్ట పరిస్థితిని సరిదిద్దాల్సిన ప్రభుత్వం సంక్షేమం పేరిట వేల కోట్లు ఖర్చు చేస్తుందే తప్ప, ధరలను నియంత్రించడం లేదు.

## అభిమాన నేతలకు ఈ - పోస్టు ద్వారా శుభాకాంక్షలు చెప్పే అవకాశం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల విజేతలను అభినందించేందుకు ఈపోస్ట్ ద్వారా శుభాకాంక్షలు తెలిపే ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు. తెనాలి పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ జి. కరుణాకర బాబు శుక్రవారం తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో విజేతలుగా నిలిచిన నాయకులకు ముఖ్యమంత్రి,, ఎమ్మెల్యే ఎంపీ ఇతర మంత్రులకు ఈ – పోస్ట్ ద్వారా అభినందనలు తెలిపేందుకు తపాలా శాఖ ఒక వినూత్నమైనకార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ –పోస్ట్ సందేశాల ద్వారా 2024 లో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశం. విజయం సాధించిన ప్రతి ప్రజా ప్రతినిధికి ఈ – పోస్ట.సందేశాల ద్వారా వారి విజయానికి




హృదయపూర్వక అభినందనలు, వారి రాబోయే పదవీకాలానికి శుభాకాంక్షలు తెలియజేయటానికి ఇది బాగా ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రజలు/ అభిమానులు కేవలం 10/– రుసుము చెల్లించి తమ దగ్గరలో ఉన్న ఏదైనా ఒక పోస్ట్ ఆఫీసు లో ఈ – పోస్ట్ ద్వారా తమ ప్రియతమ నేతకు శుభాకాంక్షలు పంపవచ్చు. ఇలా పంపించిన సందేశాలు నేరుగా మీ నాయకుడుకి చేరుతాయి. తద్వారా, అన్ని నియోజకవర్గాల నుండి విజయవంతమైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపే అవకాశం కల్పిస్తుంది. ఈ– పోస్ట్.ద్వారా ప్రజలు 1,55,000 కంటే ఎక్కువ పోస్ట్ ఆఫీస్ల నెట్వర్క్ ద్వారా ఎలక్ట్రానిక్ ట్రాన్స్ మిషన్ , ఫిజికల్ డెలివరీ కలయికతో భారతదేశంలోని ఏ చిరునామాకైనా తమ సందేశాలను పంపవచ్చు. ఈ. పోస్ట్.ఇంటర్నెట్ ద్వారా సందేశాలను సాఫ్ట్ కాపీగా పంపుతుంది. గమ్యస్థానంలో అది హార్డ్ కాపీ రూపంలో చిరునామాదారునికి డెలివరీ చేయబడుతుంది. కేవలంరూ. 10/– జిఎస్టి 12/–లకే, ఏ ఏ పరిమాణం గల పేజినీ ఈ పోస్ట్ ద్వారా పంపించవచ్చు. ఈ – పోస్ట్ సేవ గురించి మరింత సమాచారం కోసం, దయచేసి మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీసులో. సంప్రదించవచ్చని. కరుణాకర బాబు తెలిపారు.

# పాలకులం కాదు.. సేవకులం

- ఈ విజయం నియోజకవర్గ ప్రజలకు అంకితం
- శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ
- కన్నాకు ఘనస్వాగతం పలికిన తెదేపా శ్రేణులు
- నందిగామ అడ్డరోడ్డు నుండి భారీ ర్యాలీ







సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

కార్యకర్తల త్యాగాలతో.. భావితరాల భవిష్యత్తు కోసం ముందుకెళ్లామని, ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి నినాదంతోనే పనిచేశామని అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గానికి తొలిసారిగా వస్తున్న ఆయనకు నందిగామ అడ్డరోడ్డు వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు భారీగా ఘనస్వాగతం పలికారు. విశేషంగా తరలివచ్చి హారతులు ఇచ్చి ఆహ్వానించారు. పార్టీ కార్యాలయం వరకు కూటమి నినాదాలతో హోరెత్తించారు. శ్రేణులతో కలిసి కార్యాలయానికి చేరుకున్న కన్నాకు మహిళలు హారతి ఇచ్చారు .అనంతరం ఎన్ టి రామారావు, కోడెల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ మేం పాలకులం కాదు.. సేవకులం అని నిరూపిస్తామన్నారు. కూటమికి 55.38 శాతం ఓట్లు,45.60 శాతం తెదేపాకు, 39.37 శాతం వైకాపాకు వచ్చాయని వివరించారు.అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనం, ఏది పడితే అది చేస్తాం అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని.అవినీతి, అరాచకాలతో పనిచేస్తే ఇలాంటి గతే పడుతుందని హెచ్చరించారు..ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రాత్మక ఎన్నికలు జరిగాయని, 95% సీట్లు ఎన్డీయే సాధించిందన్నారు. పవన్ కళ్యాణ్ , బీజేపీతో కలిసి, అందరం కష్టపడి ప్రజల ఆదరాభిమానాలు పొందామన్నారు. చంద్రబాబుతో కలిసి ఆంధ్రప్రదేశ్ లో చరిత్రాత్మక విజయం సాధించామని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ వ్యక్తి కాదు, తుఫానన్నారు. నియోజకవర్గం లో అందుబాటులో ఉండి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగిస్తామన్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం , జనసేన , బిజెపి నాయకులు మహిళలు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న దాచేపల్లి మహిళ పోలీసులు



దాచేపల్లి,మేజర్‌న్యూస్

మతిస్థిమితం లేని మహిళ రోడ్డుపై పడి ఉండటం చూసి దాచేపల్లి మహిళా పోలీసులు మానవత్వం చాటారు. ఆ మహిళను మహిళా కానిస్టేబుల్స్ అయిన మస్తాన్ బి, విక్టోరియా రాణి స్థానిక వైద్యశాలకు తరలించి చికిత్సను అందించారు. మానవ సేవే మాధవ సేవగా భావించి , మానవత్వం చాటుకున్న మహిళ కానిస్టేబుల్స్ ను ప్రజలు, ఉన్నతాధికారులు అభినందించారు.

## యరపతినేని ని మర్యాద పూర్వకంగా కలిసిన సివిల్ కాంట్రాక్టర్లు



పిడుగురాళ్ల,మేజర్‌న్యూస్

గురజాల నియోజక వర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ని మున్సిపల్ సివిల్ కాంట్రాక్టర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం కాపు నేత,క్లాస్ వన్ సివిల్ కాంట్రాక్టర్ నూతి నారాయణ రావు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఉన్నం వెంకట్రావు, కాంట్రాక్టర్ జుజ్జురు మురళి చంద్ర మోహన్, చిలుకూరు శ్రీనివాసరావు టీంబర్ డిపో,జనసేన నాయకులు నూతి సూరిబాబు, జనసేన నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునగా నిమ్మయ్య, బొమ్మిరెడ్డి వెంకట నారాయణ మరియు మిత్రులు పాల్గొన్నారు.

## బ్రహ్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గురజాల నియోజకవర్గ మైనారిటీ నాయకులు అబ్దుల్లా

మాచవరం, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లాలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మారెడ్డిని పల్నాడు ప్రాంతానికి చెందిన ముస్లిం సోదరులు గురజాల నియోజకవర్గ మైనారిటీ నాయకులు షేక్. అబ్దుల్లా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గ మైనారిటీ నాయకులు షేక్. అబ్దుల్లా మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ముస్లింలు కూటమికి మద్దత్తు ఇచ్చి మంచి మెజారిటీతో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసారని అయన అన్నారు. చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అమరావతిలో నూతన రాజధాని ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు చంద్రబాబు ఎంతగానో కృషిచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తారన్న భావన ప్రతిఒక్క నిరుద్యోగిలో ఉండటంతో అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు పాలను కోరుకున్నారాని అయన అన్నారు. బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గం



మరింత అభివృద్ధి చెందుతుందని యరపతినేని సారథ్యంలో గురజాల నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని అయన అన్నారు.

## ఎమ్మెల్యే అరవింద బాబు కు అభినందనలు తెలియజేసిన ఏపీ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్

నరసరావుపేట, మేజర్‌న్యూస్

ఇటీవల జరిగిన నరసరావుపేట నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీచేసిన చదలవాడ అరవింద్ బాబు ఘనవిజయం సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటిరీ యస్. గురుబ్రహ్మం ఆధ్వర్యంలో అరవింద బాబు కు మెమొంటో బహుకరించి శాలువాతో ఘన సత్కారం చేశారు. ఏపీ ఎలక్ట్రిసిటి స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ సి.పి డి.సి.ల్ యూనిట్ సెక్రటరీయం శ్రీకాంత్, సెక్రటరీ కె.ప్రవీణ్, యూనియన్ నాయకులు యస్. వెంకట్ పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ యస్.ప్రసన్నకుమార్, ట్రెజరర్ యస్.గిరిబాబు, అడిషనల్ సెక్రటరీ టి.శివ నారాయణ జనరల్ సెక్రటరీ అబూబకర్ ఆఫీస్ సెక్రటరీ కరీముల్లా, గంగాధర్ రావు, రఫి యాసీన్ పి వెంకట రాయుడు,



సుభాని, మీటర్ రీడర్స్ జనరల్ సెక్రటరీ శివ సాయి, శ్రీనివాస్ రెడ్డి, రాధా కృష్ణ, షఫీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విగ్రహా విధ్వంసాల కల్చర్ మళ్లీ మొదలైంది





వినుకొండ, మేజర్‌న్యూస్

మండలం లోని హస్సనాయుడు పాలెం గ్రామం లో వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కేన మల్లిఖార్జున రావు తండ్రీ చిన రామయ్య విగ్రహానికి వైఎస్ ఆర్సిపి కార్యకర్తలు నిప్పు పెట్టారు.ఇప్పటికీ అధికారాన్ని కోల్పోయిన వైసిపి నాయకులు టిడిపి నాయకులను రెచ్చగొట్టే ధోరణి మానుకోలేదని దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారని ప్రజలు అనుకోను చున్నారు.పోలీస్ అధికారులు త్వరితగతిన విగ్రహం తగలబెట్టిన వైసిపి గుండాలను పట్టుకొని కఠినంగా శిక్షించకపోతే ఇది ఎంతటి దారి తీస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## మంచినీటి చెరువును సందర్శించిన మున్సిపల్ సిబ్బంది



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఓలేటి శ్రీనివాస్ రావు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ నాయక్ నకరికల్ మంచినీటి చెరువు మరియు శాంతినగర్ వాటర్ ప్లాంట్ సందర్శించడం జరిగినది ఈ సందర్భంగా సాగర్ కాల్వ నందు నీరు వదలడానికి సమయం ఉన్నది గనుక అంతవరకు పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నీరు అందించాలని అందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కమీషనర్ గారు ఆదేశించడం జరిగినది. అనంతరం శాంతినగర్ వాటర్ ప్లాంట్ లోని ఫిల్టర్ బెడ్ల క్లనింగ్, స్వచ్ఛమైన మంచినీరు ఫిల్టర్ చేసి ప్రజలకు అందించుటకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది.

## టీడీపీ వైసీపీ రెండు పార్టీల్లో క్రాస్ ఓటింగ్

వినుకొండ, మేజర్‌న్యూస్



నియోజకవర్గంలోని సార్వత్రిక ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందా అంటే అవుననే విధంగానే ఫలితాలు కనిపిస్తున్నాయి.నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 299 పోలింగ్ బూత్ ల్లో పోలైన ఓట్లను పరిశీలిస్తే.టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులుకు131438 ఓట్లు పోల్ అవగా, నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలుకు123856 ఓట్లు పోలయ్యాయి.కృష్ణ దేవరాయలు కంటే జీవీ ఆంజనేయులుకు 7582 ఓట్లు అధికంగా పోల్ అయ్యాయి.వైసీపీ లో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడుకి 101171 ఓట్లు పోల్ అవగా ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు105689 ఓట్లు పోల్ అయ్యాయి.బ్రహ్మనాయుడు కంటే అనిల్ కుమార్ కు 4518 ఓట్లు అధికంగా పోల్ అయ్యాయి.రెండు పార్టీల్లో క్రాస్ ఓటింగ్ వల్ల ఒక పార్టీ లో ఎమ్మెల్యే అభ్యర్థి కి అధికంగా ఓట్లు వస్తే మరో పార్టీ లో ఎంపీ అభ్యర్థి కి అధిక ఓట్లు నమోదు అయ్యాయి.

## వీరాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన జంగా కృష్ణమూర్తి



గురజాల, మేజర్‌న్యూస్

మండలంలోని మాడుగుల గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని పల్నాడు జిల్లా టిడిపి ఎన్నికల కోఆర్డినేటర్ జంగా కృష్ణమూర్తి పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మండలంలోని మాడుగుల గ్రామంలో ఇటీవల కాలంలో మృతి చెందిన సంకుల వీరాంజనే యులు కుటుంబ సభ్యులను శుక్రవారం జంగా కృష్ణమూర్తి పరామర్శిం చి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని భార్య ధనలక్ష్మిని, ఇద్దరు చిన్నారులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమ ంలో మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు యాగంటి రామారావు, చావా రామారావు, మాజీ జెడ్పిటిసి గనిపెల్లి శ్యామ్, ఏడో వార్డ్ మెంబర్ బత్తుల మట్టయ్య, పుట్ట వెంకటేశ్వర్లు, సంకుల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా శనీశ్వరుని తృతీయ వార్షికోత్సవ వేడుకలు





వినుకొండ, మేజర్‌న్యూస్

తెలుగు రాష్ట్రాలలోనే మొట్టమొదటిసారిగా శరవేగంగా నిర్మాణం జరిగి వైభవంగా పూజలు అందుకుంటున్న మహిమాన్విత లక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానము నందు మూడు సంవత్సరములు తృతీయ వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం అత్యంత వైభవ భక్తులు నిర్వహించారు.అందులో భాగంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు జానపాటి పరమేశ్వరరావు మాట్లాడుతూ మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మొదటి రోజు గణపతి పూజ నవగ్రహ మండపారాధన నవగ్రహ దేవతల షాడోప ప్రచార పూజలు,శ్రీచక్ర నవ వర్ణ పూజ,శ్రీచక్ర అభిషేకం,శ్రీలలితా సహస్ర అర్చనతో కుంకుమ పూజలు,శ్రీజేష్ఠ లక్ష్మీ మాత సన్నిధిలో నిర్వహించామని అన్నారు.లోకకళ్యాణార్థం నవగ్రహ హోమం,లక్ష్మీ గణపతి హోమం,శ్రీసూక్తి భూ సూక్తి హోమం నిర్వహించామని తెలిపారు,కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు కూరాకుల రాము,రేవెల్ల శ్రీనివాసరావు,పేరూరు సాయికుమార్,ప్రసాద్, మల్లికార్జున,శ్రీకాంత్,లక్ష్మయ్య భక్తులు పాల్గొన్నారు.



# బాలుడి ప్రాణాలు కాపాడిన 108 సేవలు

విజయపురిసౌత్, మేజర్‌న్యూస్





మాచర్ల మండలంలోని భైరవుని పాడు గ్రామం పవర్ గ్రిడ్ వద్ద గురువారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో రెండు వాహనాల మీద ఉన్న ముగ్గురు వ్యక్తులలో ఏడవ మైలు గ్రామానికి చెందిన కుర్ర శ్రీనివాస్ నాయక్, అలాగే తెలంగాణకు చెందిన మరొక వ్యక్తి చనిపోవడం జరిగింది. అందులో మూడో వ్యక్తిగా ఉన్న బాలుడు ఎస్. ఈశ్వర్ వయస్సు ఎనిమిది సంవత్సరాలు నల్గొండ జిల్లా నకరికల్లు తండాకు చెందిన వారిగా గుర్తించారు. బాలుడు గాయాలతో మాటలు లేకుండా స్పృహ తప్పి పడిపోయాడు తనని 108 వాహనంలో ఎక్కించుకొని దగ్గరగా ఉన్న మాచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా, పరిస్థితి విషమంగా ఉందని 108 సిబ్బంది జిల్లా మేనేజర్ ఎస్. సుబ్బారావు కు సమాచారం అందించగా తాను వెంటనే స్పందించి గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లాల్సిందిగా ఆదేశించారు. 108 వాహనంలో ఉన్న సిబ్బంది ఈఎంటి దుర్గాప్రసాద్ ప్రథమ చికిత్స చేస్తుండగా బ్లడ్ వాంతింగ్స్ అవుతూ పరిస్థితి చాలా విషమంగా తయారయింది. అయినా సరే ప్రథమ చికిత్స ఇచ్చుకుంటూ అదే వాహనంలో పైలెట్ గా ఉన్న శివకృష్ణ అతివేగంతో రెండు గంటల పది నిమిషాలకు గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి చికిత్స అందించి బాలుడు ప్రాణాలు కాపాడారు. చికిత్స చేసిన గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ తొందరగా తీసుకురావడం వల్ల బాలుడు ప్రాణాలు దక్కాయని 108 సిబ్బందిని ప్రశంసించారు. ఈ విషయం తెలుసుకున్న బాలుడు కుటుంబ సభ్యులు ప్రజలు వారి సేవలను హర్షించారు.

# గరిష్ట ధరకు మించి విత్తనాలు అమ్మిన వారి పై కఠిన చర్యలు





హనుమంతరావు సహాయ వ్యవసాయ సంచాలకులు,క్రోసూరు

పెదకూరపాడు,మేజర్‌న్యూస్

పెదకూరపాడు మండలంలోని పెదకూరపాడు,75 త్యాళ్ళురు గ్రామాలలోని విత్తన దుకాణాలను వి హనుమంతరావు సహాయ వ్యవసాయ సంచాలకులు, క్రోసూరు , ఐ శాంతి మండల వ్యవసాయ అధికారి,పెదకూరపాడు వారితో కలిసి తనిఖీలు నిర్వహించి విత్తన నిల్వలు,సంబంధిత రికార్డులను పరిశీలించినారు. దుకాణ దారులని గరిష్ట ధరకు మించి అమ్మిన వారి పై కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించుటం జరిగినది.విత్తన దుకాణ దారులు సోర్స్ సర్టిఫికెట్ లేని విత్తనాలను అమ్మరాదని విత్తన నిల్వ సూచన బోర్డులను రైతులకు కనిపించే విధముగా ప్రదర్శించాలని తెలియజేసారు.అదే విధముగా రైతులను వారు కొన్న విత్తనాలకు బిల్లును తప్పనిసరిగా తీసుకొని విత్తన రకము, లాట్ నెంబరు, కంపెనీ పేరు ఉండేలా చూసుకొని సంబంధిత బిల్లులను,విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తి అయ్యే వరకు తమ దగ్గర భద్రపర్చుకోవాలని సూచించినారు.రైతులు అధీకృత విత్తన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయవలెనని తెలియజేసారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతి

నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని టీ అన్నవరం గ్రామానికి చెందిన మాచిపల్లి సుబ్బారావుకు చెందిన పాడి గేదె శుక్రవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందింది. ఉదయం మేతకు బయలుదేరిన గేదెను గుర్తు తెలియని వాహనం గ్రామ సమీపాన ఉన్న అడ్డ రోడ్డు నందు ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన పాడి గేద విలువ సుమారు 70,000 ఉంటుందని యజమాని తెలిపాడు.



# జర్నలిస్టులు నుంచి జీవీకి అభినందనల వెల్లువ

వినుకొండ, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులుకు పత్రికా విలేకరులు శుక్రవారం పూలమాలలు,బొకేలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులుగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లుగా దారితప్పిన అధికారులందరికీ నో ఎంట్రీ బోర్డు పెట్టామన్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి హైదరాబాద్ నివాసంలో సోదాలు కూటమి ప్రభుత్వం ఎలా ఉండబోతోంది అనడానిడి టీజర్ మాత్రమే అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదట్నుంచీ చెబుతున్నట్లు అయిదేళ్లుగా వైకాపా చేసిన లాండ్,శాండ్,మైనింగ్,లిక్కర్ మాఫియాల మొత్తం నిగ్గు తేల్చి తీరుతామనీ ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత,కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు,జనసేన అధిపతి పవన్‌కల్యాణ్,లోకేష్ కూడా మొదట్నుంచీ అదే చెబుతున్నారనీ గుర్తు చేశారు. జగన్ సీఎంగా అయిదేళ్ల పాటు వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, వాటిని చక్కదిద్దటం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. చంద్రబాబు, పవన్,లోకేష్ ముందే చెప్పినట్లు తప్పు చేసిన వాళ్లను వదిలేది లేదని,తప్పు చేయని వాళ్లకు ఎలాంటి





ఇబ్బంది ఉండదనీ స్పష్టం చేశారు. ప్రత్యేకించి లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రస్తావించిన రెడ్‌బుక్‌లో ఉన్న వారందరూ వాళ్ల వాళ్ల తప్పులకు మూల్యం చెల్లించాల్సిందే నన్నారు. అయిదేళ్ల అరాచకాలకు సంబంధించిన ఫైళ్లు మాయం చేసి,ఆధారాలు ధ్వంసం చేసి,సాక్ష్యాలు చెరిపేసి తప్పిం చుకుని పోదామంటే కుదరదన్నారు. ఇదే సందర్భ ంగా చంద్రబాబు ప్రమాణస్వీకారంతోనే ప్రజారాజధాని అమరావతికి మళ్లీ ప్రాణప్రతిష్ట జరగబోతోందని,ఆంధ్రుల కలలరాజధాని ప్రపంచస్థాయి నగరంగా,అవకాశాల స్వర్గం గా,సర్వాంగ సుందరంగా అమరావతి రూపుదిద్దు కోబోతోం దన్న మాటే ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. పోల వరం పూర్తి, నదుల అనుసంధానంతో రాష్ట్రమంతా జలస వ్వడులు కూడా త్వరలోనే చూస్తామన్నారు. వరికపూ డిశెల, పల్నాడు వాటర్ గ్రిడ్ పూర్తి చేసు కునే సదావకాశం వచ్చిం దన్నారు. రాష్ట్ర ప్రజలు అందించిన అద్భుత విజ యంతో కేంద్రంలో తెలుగుదేశం పార్టీ,చంద్రబాబు కీలక పాత్ర పోషి ంచే అవకాశం రావడమూ ఈ కలల సాకారానికి ఉపకరిం చనుందన్నారు. కేంద్రంలో మరోసారి చంద్రబాబు కింగ్‌మే కర్ పాత్ర పోషించనున్నా రని,ఈ పాత్రను రాష్ట్రాభివృద్ధికి వినియోగించుకుంటా మన్నారు. ప్రభుత్వ కార్యాలయలను ప్రజాపాలన వేదికలు గా మార్చు తామని జీవీ అన్నారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి

మండలం లోని చక్క్రయపాలెం గ్రామం నందు ఈతకు వెళ్లి బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది.స్థానికులు చెప్పిన వివరాల మీదకు పదిమంది బాలూరు ఈతకు వెళ్లగా వారిలో బాణావత్ కొండ నాయక్ కుమారుడు బాణావత్ మంత్రు నాయక్(14) నీట మునిగి మృతి చెందాడు. బాలుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

-మేజర్‌న్యూస్, బొల్లాపల్లి

## యరపతినేని విజయానికి సహకరించిన బీసీ లందరికీ ధన్యవాదాలు

గురజాల, మేజర్‌న్యూస్

ఎన్డిఏ ఉమ్మడి కూటమి అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యరపతినేని శ్రీనివాసరావుకి ఇంతటి ఘనవిజయాన్ని చేకూర్చిన బీసీ సోదరీ సోదరీమణులకు, గురజాల నియోజకవర్గం రజకులందరికీ తెలుగుదేశం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య తెలిపారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఇంతటి ఘనవిజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలందరికీ రానున్న ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి, రజక యువ నాయకులు కోయ పుల్లారావు, కొమ్మరాజు లక్ష్మీ, బండి శ్రీనివాస్ రావు, బండి నాగేశ్వరావు, మక్కిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## కన్నాకు శుభాకాంక్షల వెల్లువ







సత్తెనపల్లి , మేజర్‌న్యూస్

భారీ మెజారిటీతో గెలిచిన శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణను ఆయన కార్యాలయంలో పలువురు అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా, బిజెపి, జనసేన పార్టీల నుంచి శ్రేణులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. డి.ఎస్.పి గురునాథ బాబు, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ లు వారి సిబ్బందితో కలిసి శాసనసభ్యులు కన్నాకు పుష్ప గుచ్చాన్ని అందించి, సాలువాతో సత్కరించి సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసిన ఈ సందర్భంగా ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా నియోజకవర్గ కార్యాలయానికి రావడంతో అభిమానులు, శుభాకాంక్షలు తెలిపేవారు వెల్లువలా కార్యాలయానికి చేరుకున్నారు

**25 సంవత్సరాల తరవాత నరసరావుపేట నియోజకవర్గంలో**

# పసుపు జెండా ఎగిరింది

### నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహన కృష్ణ



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన డాక్టర్. చదలవాడ అరవింద్ బాబు గారికి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపిన నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహన కృష్ణ గారు. చదలవాడ అరవింద్ బాబు గారు నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా గెలవటానికి, అలాగే 1999 నుండి 25 సంవత్సరాల తరువాత మళ్ళీ ఇప్పుడు నరసరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవటానికి తనవంతు శాయశక్తులా కృషి చేసిన మన్నవ మోహన కృష్ణ గారికి నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. చదలవాడ అరవింద్ బాబు గారు మరియు వారి కుటుంబం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## సిఐడి కార్యాలయం వద్ద బాధితులతో తెలుగు యువత సంబరాలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: అధికార దురహంకారంతో నియంత జగన్‌రెడ్డికి తాబేదార్లుగా వ్యవహరించిన అధికారులకి శంకరగిరి మాన్యాలు తథ్యం అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ అన్నారు. గుంటూరు లోని సిఐడి ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో సిఐడి బాధితులతో కలిసి కేక్ కోసి భారీగా బాణసంచా కాల్చి సంబరాలు. అనంతరం కార్యాలయం వెలుపల ఉన్న అధికారులకు మిఠాయిలు పంచిన తెలుగుయువత నేతలు. తెలుగుయువత నేతలు వస్తున్నారని సమాచారాన్ని తెలుసుకొని ముందుగానే బయటకు వెళ్ళిపోయిన కొందరు అధికారులు. గడచిన ఐదేళ్లలో ప్రతిపక్షాలు ప్రజాసంఘాలు మీడియా సంస్థల యాజమాన్యాలను సైతం సిఐడి పేరుతో అక్రమ కేసులతో మానసిక వేధింపులకు గురిచేసి ఇష్టారాజ్యంగా కొందరు అధికారులు స్వామి భక్తి ప్రదర్శించారు. కార్యకర్తలను మానసిక వేదనకు గురిచేసారు. ఫోన్లు ల్యాప్టాప్‌లు, బండ్లు సీజ్ చేసి పైశాచిక ఆనందం పొందారు. గౌరవ కోర్టులను సైతం లెక్కచేయలేని పరిస్థితి. కార్యక్రమంలో సిఐడి కేసు బాధితులు చేరెడ్డి జనార్ధన్, షేక్ ఫిరోజ్, మంచోడు మణి, కరణం ప్రభాకర్, అభిరామ్ లతో పాటు టిడిపి వాణిజ్యవిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు వలివేటి కృష్ణ, పశ్చిమ అధక్షులు తల్లం శేఖర్, తెలుగుయువత నాయకులు చెరుకుపల్లి నాగరాజు, గుత్తికొండ కిరణ్ యాదవ్, మన్నెం శ్రీనివాసరావు, ఈదర త్రినాద్, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు కురంగి అనిల్, కొమ్మినేని కోటేశ్వరావు, శ్రీపతి రాంబాబు, చిక్కాల శివ, బుల్లా కుమార్ బాబు, శేషాద్రి సాంబశివరావు, శౌంఠినేని అనిల్, క్షత్రి పూర్ణ సింగ్, చిరుమామిళ్ల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మండల టిడిపి నాయకులు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయం సాధించిన భాష్యం ప్రవీణ్‌ని కలిసిన పెదకూరపాడు మండలం పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, మాజీ మండల అధ్యక్షులు గల్లా బాబురావు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ సభ్యులు వడ్లమూడి అప్పారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కిన సాగర్, డాక్టర్స్ విభాగం సభ్యులు గుడిపూడి చిన్నరాజు, గారపాడు సీనియర్ నాయకులు పెనుముచ్చు రామారావు కరుణ, మండల నాయకులు ప్రవీణ్ ని కలిసి అభినందనలు తెలియజేశారు.

# జివి ఇంటి వద్ద అభిమానుల కోలాహలం





వినుకొండ మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఇంటి వద్ద శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులతో కోలాహలంగా మారింది. వినుకొండ ఎమ్మెల్యేగా తన ప్రత్యర్థి బొల్లా బ్రహ్మనాయుడుపై 30,276 ఓట్ల అఖండ మెజారిటీతో జీవి ఆంజనేయులు విజయం సాధించారు. బారీ మెజారిటీతో గెలుపొందిన తమ నాయకుడిని కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం కార్యకర్తలు నాయకులతో పాటు జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో తరలి వచ్చారు. దీంతో స్థానిక కొత్తపేటలోని జీవీ నివాసం వద్ద గత మూడు రోజులుగా అభిమానులతో పండుగ

### భారీగా తరలివచ్చిన ప్రజాగణం

వాతావరణం నెలకొంది. ప్రజలందరికీ జీవీ అభివాదం చేశారు. అనంతరం కార్యకర్తలు జీవిని పూలమాలతో సత్కరించారు. అనంతరం మైనారిటీ నాయకులు తెచ్చిన కేకును జీవి కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలను ఉద్దేశించి జీవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తాను ఎంతో రుణపడి ఉన్నానని అన్నారు. నియోజకవర్గం ప్రజలు, కూటమి శ్రేణులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అభిమానులు నా విజయానికి విశేష కృషి చేసి గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో నియోజకవర్గ ప్రజలు అఖండ మెజార్టీని ఇచ్చి గెలిపించాలని, తనపై పెట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తానని, వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారం తోపాటు, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందజేయడం, పల్నాడు ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన వరికపాడిసెల ప్రాజెక్టును అనధికారంలోనే పూర్తి చేస్తామని భరోసా నించారు. ప్రజా సంక్షేమానికి, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు అభివృద్ధిలో భాగస్వామ్యం సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## చిరుమామిళ్ల మధుబాబుపై ప్రశంసల జల్లు కురిపించిన చంద్రబాబు

తమాచర్ల మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు పై టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించుకొని వస్తానని ఇచ్చిన మాట నెరవేర్చుకుని వచ్చావని చంద్రబాబు మధుబాబును అభినందించారు. ఉండవల్లిలోని ఆయన నివాసంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చిరుమామిళ్ల మధుబాబులు చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి మధ్య ఆసక్తికర సంభాషణలు చోటుచేసుకున్నాయి. 2021 డిసెంబర్లో జూలకంటి బ్రహ్మానందరెడ్డిని మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా నియమించే ముందు మధుబాబు అభిప్రాయం కూడా తీసుకున్నారు. దీంతో మధుబాబు కచ్చితంగా గెలిపించుకొని మిమ్ములను కలుస్తానని ఇచ్చిన మాటను గుర్తు చేశారు. అదేవిధంగా జూలకంటిని మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించిన నాటి నుండి తమ సామాజిక వర్గం వారిని అందరిని ఏకం చేయడమే కాకుండా పిన్నెల్లి విభజించి పాలించిన సామాజిక వర్గాలన్నిటిని ఒక తాటిపైకి తీసుకొచ్చి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గెలుపుకి మధుబాబు విశేష కృషి చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఫలితాలు అనంతరం జూలకంటితో కలిసి మధు బాబు చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మానందరెడ్డిని అదేవిధంగా



చిరుమామిళ్ల మధుబాబును చంద్రబాబు అభినందించారు. అనంతరం పల్నాడు జిల్లాలోని అత్యధిక మెజారిటీ సాధించటం గొప్ప విషయం అంటూ ఆయన సంతోషం వెలిబుచ్చారు.

# వైసిపి పార్టీ నాయకుల పై దాడులకు పాల్పడవద్దు

- -యరపతినేని శ్రీనివాసరావు – అభివృద్ధితో వారికి బుద్ధి చెబుదాం
- -5ఏళ్ళలో తెదేపా వారిని ఇబ్బంది పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుందాం
- -ఎన్నికల వరకే రాజకీయాలు... తరువాత అంతా నా కుటుంబ సభ్యులే
- -అభివృద్ధి పథంలో గురజాల నియోజకవర్గాని తీసుకువెళ్దాం
- -నియోజవర్గంలో ఎవరికైనా సమస్యలు ఉంటే నాకు ఫోన్ చేయండి



గురజాల, మేజర్‌న్యూస్: 5 సంవత్సరాల వైసిపి అరాచక పాలన తర్వాత టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు చాలా సంతోషంగా ఉన్నారని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఒక ప్రకటన ఆయన మాట్లాడుతూ అవమానాలను భరించి, ఇబ్బందులను అధిగమించి, తప్పుడు కేసుల్ని ఎదుర్కొని కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికీ కూడా, మూడు పార్టీల కూటమి కార్యకర్తలు, నాయకులు అందరికీ అభినందనలు తెలిపారు. ఇప్పుడు మనం అధికారంలోకి వచ్చాం, ప్రజలు వన్ సైడ్ గా తీర్పు ఇచ్చారు, బాధ్యతలు పెరిగాయి, ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని మనం బాధ్యతగా అందరూ కూడా కలిసికట్టుగా అభివృద్ధి వైపు గురజాల నియోజవర్గాన్ని తీసుకెళ్లాలని, దయచేసి మీకు జరిగిన అవమానాన్ని దృష్టిలో పెట్టుకుని ఎవ్వరు కూడా వైసిపి వాళ్ల మీద గానీ, ఎవ్వరి మీద గానీ దాడులకు పాల్పడవద్దు, ఎవ్వరు కూడా ఇతరుల వ్యాపారాల్లో జోక్యం చేసుకోవద్దు, ఎందుకంటే వాళ్ళ అరాచకాలు ఏ విధంగా జరిగాయో మనం చూసాం... వాళ్ళు చేసిన ట్లుగానే మనం చెయ్యకూడదు అని అన్నారు. మనం అభివృద్ధి పదంలో మన నియోజకవర్గాన్ని తీసుకెళ్దాం, తప్పు చేసిన ప్రతి ఒక్కరు కూడా చట్టపరంగా, న్యాయపరంగా వాళ్ళకి ఇబ్బందులు తప్పవని, అవన్నీ కూడా చట్టపరంగా చర్యలు తీసుకుందాం, వ్యక్తిగతంగా ఎవ్వరి మీద దాడులకు పాల్పడవద్దు, ఎవ్వరూ వ్యాపారుల జోలికి పోవద్దని కోరారు. నియోజకవర్గ ప్రజలందరినీ కూడా ఒకటే కోరుతూన్నాను, మీకు ఎవ్వరి నుంచైనా ఇబ్బందులు ఉంటే, దయచేసి నా నెంబర్ మీకు ఇస్తున్నాను, నాతోటి కాంటాక్ట్ చేసి నాకు చెప్పండి మీకు ఏ ఇబ్బందులు లేకుండా నేను చూసుకుంటాను, ఎన్నికల వరకే రాజకీయాలు, ఎన్నికల తర్వాత నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే, తప్పకుండా ఎవరు ఏ అవసరం ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి సంప్రదించవచ్చు, ఎటువంటి ఆందోళన కూడా ప్రత్యర్థ పార్టీలు పడాల్సిన పనిలేదు. దయచేసి మీరందరూ కూడా సంయమనంతో ఉండాలని కోరుకుంటున్నాను. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే 9849355955 ఫోన్ చేయండి అని తెలిపారు.